# ప్రొ. జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం

## వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్

## రాష్ట్ర రైతాంగానికి వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు

### తేది 08.08.2018 (బుధవారం ఉదయం) వరకు

బులెటిన్ నెం . XXIX /62/2018 తేది: 03.08.2018

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 31-36 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20-28 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో ఉత్తర తెలంగాణా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే సూచనలున్నాయి మరియు రాష్ట్రంలోని మిగత ప్రాంతాలలో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉండవచ్చు. పగటి ఉష్ణోగ్రతలు 30-37 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20-26 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు**

- నేలలో తేమశాతం తక్కువగా ఉన్నందున మరియు రాబోవు ఐదు రోజులలో అక్కడక్కడ తేలికపాటి వర్షపాత సూచనలు మాత్రమే ఉన్నందున
  - వర్షాధార పంటలలో అంతర సేద్యం చేసి తేమను సంరక్షించుకోవాలి.
  - నేలలో వేసే పైపాటు ఎరువులను వాయిదా వేసుకోవాలి.
  - పొడివాతావరణం ఉన్నందున రసంపీల్చే పురుగుల నివారణ చర్యలు చేపట్టాలి.
- ప్రస్తుత బెట్ట పరిస్థితుల దృష్ట్యా ప్రత్తి, మొక్కజొన్న మరియు సోయాచిక్కుడు వంటి వర్షాధార పంటలకు నీటి కుంటల (Farm Ponds) నుండి నీటి తడి ఇవ్వాలి.
- రైతులు తెలంగాణ సోన (RNR 15048) మరియు ఇతర స్వల్ప కాలిక వరి రకాల విత్తనాన్ని ఆగస్టు 05 వ తేదీలోపు నారుమడి పోసుకోవాలి .
- దోమపోటు ఉధృతి తగ్గించుటకు ప్రతి రెండు మీటర్లకు 20 సెం.మీ. కాలిబాటను వదులుకొని తూర్పు పడమర దిశలలో వరసలను ఉండే విధంగా వరినాట్లు వేసుకోవాలి.
- ప్రస్తత వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో రసం పీల్చే పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, మొనోక్రోటోఫాస్ మందును మరియు నీటిని 1:4 నిష్పత్తిలో కలిపి లేత కాండంపై మెత్తని బ్రష్ తో విత్తిన 30 మరియు 45 రోజుల పైరుకు పూయవలెను.
- జోగులాంబ_గద్వాల్, వనపర్తి మరియు మహబూబ్ నగర్ జిల్లాలో జూన్ రెండవ పక్షంలో విత్తిన ఆముదం పంటపై దాసరి పురుగు ఆశించడం గమనించడమైనది. పురుగు ఉధృతిని గమనిస్తూ సమగ్ర సస్యరక్షణ పద్దతులను పాటించాలి.
  - పొలంలో ఎకరాకు 8-10 పక్షి స్థావరాలను అమర్చాలి.
  - దాసరి పురుగు మొదటి దశలో పరాన్న జీవులకు హాని చేయని వేపనూనె 5 మి.లీ. లీటరు నీటిలో కలిపి ఆకుల అడుగు భాగం బాగా తడిచేలా పిచికారి చేయాలి.

- పొలంలో దాసరి పురుగును ఆశించే మైక్రోప్లైటిస్ పరాన్న జీవి ఉనికిని గమనించాలి. పరాన్న జీవి ఆశించినచో ఏ విధమైన పురుగు మందులు పిచికారి చేయరాదు.
- పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు **1.5 గ్రా. ఎసిఫేట్ లేదా 1.5 గ్రా, థయోడికార్బ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**

**కూరగాయలు**

- ప్రస్తుత పొడి వాతావరణ పరిస్థితులలో రసం పీల్చే పురుగుల ఉధృతి పెరిగే సూచనలున్నాయి. నివారణకు ఫిప్రోనిల్ @ 2మి.లీ. లేదా థయోమిథాక్సిమ్ @ 0.3 గ్రా మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి) & అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం 040-24016901

**PROFESSORJAYASHANKARTELANGANASTATEAGRICULTURALUNIVERSITY**
**Agro Climate Research Centre(ACRC),**
**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**
**WEATHER BASED AGRO ADVISORIES FOR THE PERIOD ENDING 08.08.2018 (Till Wednesday morning)**

**BulletinNo.XXIX/62/2018** **Dt:03.08.2018**

During last three days light rains occurred at isolated places over different parts of the State. The maximum and minimum temperatures ranged between 31-36$^0$C and 20-28$^0$C respectively. As per the forecast received from Meteorological Centre, Hyderabad, light rains at isolated places may occur in North Telangana districts and dry weather may prevail in remaining parts of the State during next five days. The maximum and minimum temperatures are likely to range between 30-37$^0$C and 20-26$^0$C, respectively.

## WEATHER BASED AGRO-ADVISORIES

- In view of the low soil moisture content and forecast of light rains at isolated places, farmers are advised to follow
  - Take up inter cultivation to conserve soil moisture in rainfed crops
  - Postpone the top dressing of fertilizers
  - In view of prevailing dry weather conditions take up control measures against sucking pests
- Provide lifesaving irrigation for rainfed crops like Cotton, Maize and Soybean in view of the prevailing dry spell wherever water is available in farm ponds.
- Complete the sowing of paddy nurseries of Telangana Sona (RNR 15048) and other short duration rice varieties by 05$^{th}$ August.
- Apply Carbofuran 3 G @ 800 g /200sq.m. (2 Guntas) to rice nurseries one week before pulling nursery.
- Take up transplanting of rice in East West direction with 20 cm alley ways at 2 m interval to minimize the incidence of BPH during crop season.
- Prevailing weather conditions are congenial for the incidence of sucking pests in cotton. To prevent the pests, apply Monocrotophos and water in 1:4 ratio with a soft brush on tender part of the stem for 30 and 45 days old crop.
- The incidence of Castor Semilooper is noticed in crop sown during 2$^{nd}$ fortnight of June in Jogulamba_Gadwal, Wanaparthy and Mahabubnagar Districts. Monitor the spread of the pest and adopt the following IPM measures
  - Arrange bird perches @ 8-10 per acre
  - To control early instar larvae spray Neem oil @ 5 ml or BT @ 1 g per litre of water.
  - Observe for natural Parasitization of *Microplitus* in the field. If noticed, do not spray the chemical
  - Under severe incidence of pests spray Acephate @ 1.5 g or Thiodicarb @ 1.5g per litre of water.

**Vegetables**

- The prevailing dry weather conditions are congenial for incidence of sucking pests in vegetables. To control, spray Fipronil @ 2ml or Thiomethoxim @ 0.3g per litre of water.

**Principal Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC)**
**PJTSAU,Rajendranagar,Hyd-30.**